జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
గురువారం 23 అక్టోబర్ 2025 పేజీలు : 14

2 లో..



నేలకొరిగిన పంట పొలాలు

# ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

- కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం తక్షణమే కొనుగోలు చేసి మిల్లులకు తరలించాలి
- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



నల్గొండ అక్టోబర్ 22(ప్రజా జ్యోతి ప్రతినిధి):

అకాల వర్షాలను దృష్టిలో ఉంచుకొని ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సంబంధిత అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం సరైన తేమ, నాణ్యత ప్రమాణాలు కలిగి ఉన్నట్లయితే తక్షణమే కొనుగోలు చేసి మిల్లులకు తరలించాలని చెప్పారు. బుధవారం ఆమె దాన్యం సేకరణ పై పౌర సరఫరాలు, సంబంధిత శాఖల అధికారులతో తన ఛాంబర్ లో సమీక్షించారు. ఎక్కువ రోజులు కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యం ఉండడం వల్ల వర్షానికి తడిసిపోయే ప్రమాదం ఉందని, అందువల్ల వచ్చిన ధాన్యాన్ని నాణ్యత ప్రమాణాలను తనిఖీ చేసి, తేమను చూసి సరైన ప్రమాణాలతో ఉంటే తక్షణమే కొనుగోలు చేసి అప్పటికప్పుడే మిల్లులకు పంపించాలని చెప్పారు. వర్షాలను ...మిగతా 2లో




2 లో..

## వాడపల్లి సరిహద్దు ఆర్టీఏ చెక్ పోస్ట్ మూసివేత

రికార్డులు, పరికరాలు జిల్లా కార్యాలయానికి తరలింపు ఫ్లెక్సీ ల ఏర్పాటు

## దేవిరెడ్డి రాంరెడ్డి కుటుంబం సేవలు సేవలు మరువలేనివి

కలెక్టర్ తో కలిసి కంటి వైద్య శిబిరం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

2 లో..



## తెలంగాణ సరిహద్దు రవాణా శాఖ చెక్ పోస్ట్ మూసివేత




నాగార్జునసాగర్ అక్టోబర్ 22 ప్రజా జ్యోతి

నాగార్జునసాగర్ తెలంగాణ రాష్ట్ర సరిహద్దు లో ఉన్న రవాణా చెక్ పోస్ట్ బుధవారం నుంచి మూసి వేసినట్లు అధికారులు వెల్లడించారు,రవాణా శాఖ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం,నాగార్జు నసాగర్ ఆంధ్ర తెలంగాణ సరిహద్దు సమీపంలో ఉన్న తెలంగాణ అంతర్రాష్ట్ర సరిహద్దు రవాణా చెక్ పోస్ట్ ను కేంద్ర ప్రభుత్వం ఆన్లైన్ టాక్స్ విధానాన్ని అమలు చేస్తున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రవాణా శాఖ అధికారులు బుధవారం చెక్ పోస్ట్ ను మూసివేస్తున్నట్లు వెల్లడించారు.



## నిరుద్యోగ యువత కోసమే మెగా జాబ్ మేళా

పాల్గొననున్న 250 ప్రముఖ కంపెనీలు
క్యూఆర్ కోడ్ ద్వారా ఇప్పటి వరకు 12500 మంది రిజిస్ట్రేషన్
నేరుగా కూడా హాజరు కావచ్చు
మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

8 లో..

# కోదాడ మండలంలో నేలకొరిగిన పంట పొలాలు



**కోదాడ టౌన్,అక్టోబర్ 22 ( ప్రజా జ్యోతి):**

కోదాడ మండల పరిధిలోని పలు గ్రామాల్లో బుధవారం కురిసిన అకాల వర్షానికి వరి పంట పొలాలు నేలకొరిగాయి. రైతులు కష్టపడి పండించిన పంట తీరా పంట కోత కి వచ్చే సమయానికి వర్షం కారణంగా నేలపై ఒరగడంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం వ్యవసాయ అధికారుల చేత సర్వే చేయించి నష్టపరిహారాన్ని అందించాలని పలువురు రైతులు కోరుతున్నారు.

# ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

దృష్టిలో ఉంచుకొని రైతులు పూర్తి నాణ్యతతో కూడుకున్న ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, తాలు, తరుగు , చెత్త, చెదారం లేకుండా, అలాగే సరైన తేమ శాతంతో కొనుగోలు కేంద్రాలకు తెచ్చినట్లయితే తక్షణమే కొనుగోలు చేసేందుకు అవకాశం ఉంటుందని, లేనట్లయితే వర్షం వల్ల ధాన్యం



తడిసిపోతుందని, దానివల్ల రైతులకు, నిర్వాహకులకు ఇబ్బందులు ఏర్పడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జే .శ్రీనివాస్, నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, ధాన్యం సేకరణ నల్గొండ జిల్లా ప్రత్యేక అధికారి నాగేశ్వరరావు, మార్కెటింగ్



శాఖ ఏడి ఛాయాదేవి, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ గోపికృష్ణ, జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేష్, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, జిల్లా సహకార అధికారి పత్యా నాయక్, ఆర్టీవో అధికారులు, ఉన్నారు.

# వాడపల్లి సరిహద్దు ఆర్టీఏ చెక్ పోస్ట్ మూసివేత

## రికార్డులు, పరికరాలు జిల్లా కార్యాలయానికి తరలింపు

## ప్లెక్సీ ల ఏర్పాటు

**దామరచర్ల, అక్టోబర్ 22,( ప్రజాజ్యోతి ):**

దామరచర్ల మండలంలోని వాడపల్లి వద్ద ఏర్పాటుచేసి అంతర్రాష్ట్ర ఆర్టిఏ చెక్ పోస్ట్ ను బుధవారం అధికారులు మూసివేశారు.





రాష్ట్రంలోని అన్ని రవాణా చెక్ పోస్ట్ లను మూసివేయాలని రెండు నెలల క్రితమే రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అయినప్పటికీ అంతర్ రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్టులు కొనసాగటంపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేయడంతోపాటు 22 వ తేది సాయంత్రం 5 గంటలలోపు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని సరిహద్దు చెక్ పోస్ట్ లను మూసివేయాలంటూ ఆదేశించడం తో రవాణా శాఖ కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. దీంతో హుటా హుటిన కార్యాలయంలోని సామాగ్రిని, జిల్లా రవాణా శాఖ కార్యాలయానికి తరలించారు. చెక్ పోస్ట్ ను మూసివేస్తున్నట్లు బ్యానర్లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూఉన్నతాధికారుల ఆదేశాలతో చెక్ పోస్ట్ ల దగ్గర ఉన్న బోర్డులు బారికెడ్లు, సిగ్నల్ కోసం ఏర్పాటుచేసిన పరికరాలు, ఆఫీస్ సామాగ్రి జిల్లా కార్యాలయానికి తరలిస్తున్నామని, ఆర్థిక, పరిపాలనా రికార్డులను సమన్వయం చేసి భద్రపరచాలని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రికార్డులను జిల్లా కార్యాలయంలో భద్రపరచనున్నట్లు తెలిపారు. వాహనదారులు ఆన్లైన్లో నిబంధన మేరకు రుసుము చెల్లించి, అన్ని అనుమతులు తీసుకొని ప్రయాణించాలని కోరారు.కొంతమంది సిబ్బందిని ఇతర శాఖలకు బదిలాయింపు చేసి తగిన పోస్టులు ఇవ్వనున్నట్లు సమాచారం.

# దేవిరెడ్డి రాంరెడ్డి కుటుంబం సేవలు సేవలు మరువలేనివి

## కలెక్టర్ తో కలిసి కంటి వైద్య శిబిరం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

**రామన్నపేట,అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి)**

దేశ విదేశాలలో వివిధ హోదాలలో స్థిరపడిన వారు మూలాలు మరవకుండా గ్రామ ప్రజలకు వీలైనంత మేర సేవలు చేయాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం తెలిపారు. బుధవారం మండలంలోని మునిపంపుల గ్రామంలో మాజీ సర్పంచ్ దేవీ రెడ్డి రామిరెడ్డి స్మారకార్థం అతని సతీమణి మాజీ సర్పంచ్ దేవి రెడ్డి



సావిత్రమ్మ, ఎన్నారైలు దేవీ రెడ్డి పద్మ వీరేందర్ రెడ్డి దంపతులు ఏర్పాటు చేసిన ఉచిత కంటి పొర చికిత్స శిబిరంలో కలెక్టర్ ఎం. హనుమంతరావు తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వర్గీయ రామిరెడ్డి సావిత్రమ్మ దంపతులు 34 సంవత్సరాలుగా సేవలు అందించే భాగ్యం కలుగడం వారి మంచితనానికి నిదర్శనమని వారిని స్ఫూర్తిగా తీసుకొని ఎన్నారైలు వీరేందర్ రెడ్డి పద్మ దంపతులు సేవలు





అందించడం అభినందనీయమని తెలిపారు. కలెక్టర్ ఎం హనుమంతరావు మాట్లాడుతూ పోషకాహార లోపం, అధికంగా మొబైల్స్ వాడటం కంటి సమస్యలకు ప్రధాన కారణమని తెలిపారు. కండ్ల సమస్యలను నిర్లక్ష్యం చేయవద్దు అని చెప్పారు. ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధిగాంచిన శంకర్ నేత్రాలయం వారి సహకారంతో 14 గ్రామాల ప్రజలకు ఉచితంగా కంటి పరీక్షలు చికిత్సలు కళ్లద్దాలు పంపిణీ చేసే కార్యక్రమం నిర్వహించడం ఆదర్శనీయమని తెలిపారు. మొబైల్స్ ను అధికంగా వాడటం వలన విలువైన సమయంతో పాటు ఆరోగ్యం దెబ్బతింటుందని తెలిపారు. ప్రోగ్రాం కోఆర్డినేటర్ తొల్పునూరు చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎన్నారైలు దేవి రెడ్డి వీరేందర్ రెడ్డి పద్మ, సీఎం భద్రత విభాగం అధికారి గుమ్మి చక్రవర్తి రెడ్డి, ఆర్కె చైర్మన్ గుమ్మి రామ్ రెడ్డి,డిఎం అండ్ హెచ్ ఓ మనోహర్, శంకర్ నేత్రాలయ ప్రతినిధి భాను, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి, తహసిల్దార్ లాల్ బహదూర్ ఎంపీడీవో ఆవుల రాములు, ఏపిఎం జానీ మియా,మాజీ సర్పంచ్ కట్ట యాదయ్య, బొడ్డుపల్లి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# శస్త్ర చికిత్స చేసి పెంపుడు కుక్క ప్రాణాలు కాపాడిన వైద్యుడు పెంటయ్య



**కోదాడ టౌన్, అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి):**

కోదాడ పట్టణంలోని ఉత్తమ్ పద్మావతి కాలనీకి చెందిన విలాసకవి నరసరాజు తన పెంపుడు కుక్క గత నెల రోజుల నుంచి చెవి దగ్గర ఇన్ఫెక్షన్ సోకడంతో తీవ్ర జ్వరంతో బాధపడుతూ ఏమి ఆహారం తినకపోవడంతో తీవ్ర అనారోగ్యం బారిన పడింది. కాగా మంగళవారం కోదాడ పట్టణంలోని పశు వైద్యశాలకు తీసుకురాగా పరీక్షించిన ప్రాంతీయ పశు వైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పి. పెంటయ్య బుధవారం శాస్త్ర చికిత్స చేసి పెంపుడు కుక్క ప్రాణాలు కాపాడారు. తాను ఎంతో ఇష్టంగా పెంచుకున్న పెంపుడు కుక్క ప్రాణాలు కాపాడిన వైద్యుడు పెంటయ్యకు విలాస కవి నరసరాజు కృతజ్ఞతలు తెలిపారు.

# కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యం అమ్మి గిట్టుబాటు ధరను పొందాలి

### ధాన్యం కొనుగోలు కేంద్రంను ప్రారంభించిన చైర్మన్ దామోదర్ రెడ్డి

**చౌటుప్పల్, అక్టోబర్ 22 ( ప్రజా జ్యోతి ) :**

రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యమును ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే అమ్మి గిట్టుబాటు ధరను పొందాలని చౌటుప్పల్ సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి తెలిపారు.





మండలంలోని నక్కలగూడెం గ్రామంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ను బుధవారం సంఘం చైర్మన్ దామోదర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రైతులు తమ ధాన్యాన్ని శుభ్రపరచుకొని రాళ్ళు, మట్టి పెడ్డలు లేకుండా చూసుకోవాలని, తేమశాతం 17 లోపు వచ్చేటట్టు తమ ధాన్యాన్ని ఎండ బెట్టుకోవాలన్నారు. అనుకోకుండా వర్షాలు కురుస్తున్నందున రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, మార్కెట్ కు తీసుకువచ్చిన ధాన్యంపై కవర్లు కప్పుకోవాలని, ఏ గ్రేడ్ ధాన్యానికి రూ. 2389 లు, బి గ్రేడ్ ధాన్యానికి రూ. 2369 లు మద్దతు ధర ప్రభుత్వము చెల్లిస్తున్నట్లుగా తెలిపారు. మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు మాట్లాడుతూ రైతులు తాము వేసుకున్న పంటలకు సంబంధించిన వివరాలను వ్యవసాయ విస్తరణ అధికారులను కలిసి నమోదు చేయించుకోవాలని, తమ ఆధార్ కార్డులకు ఫోన్ నెంబర్లను లింక్ చేయించుకోవాలని ఏవో నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈవో సౌమ్య, సంఘం డైరెక్టర్ దుర్గ కృష్ణ, సంఘం కార్యదర్శి వై రమేష్, రైతులు యాస అశోక్ రెడ్డి, యాస బుచ్చిరెడ్డి, జి జంగయ్య, శ్రీశైలం డి మహేష పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే

### ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి కారణంగానే కొనుగోళ్లు ఆలస్యం

### ప్రభుత్వ అధికారులు, మిల్లర్ల మధ్య సమన్వయ లోపం కారణంగానే రైతులు ఇబ్బందులు

### నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య

**నల్గొండ, నకిరేకల్ అక్టోబర్ 22(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

నల్గొండ జిల్లా, నకిరేకల్ పట్టణ కేంద్రంలోని చీమలగడ్డ నందు గల పిఏసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య సందర్శించారు, ఈ సందర్భంగా ధాన్యం అమ్మకానికి రోజుల తరబడి ఎదురుచూస్తున్న రైతులతో



ఆయన మాట్లాడారు, ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి కారణంగానే కొనుగోళ్లు ఆలస్యం అవుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు, ప్రభుత్వ అధికారులు, మిల్లర్ల మధ్య సమన్వయ లోపం కారణంగానే రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి ఆరోపించారు, ప్రభుత్వం చొరవ తీసుకొని అధికారులు మిల్లర్లను సమన్వయం చేసి కొనుగోళ్లు వేగవంతం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# 2024 మార్చి తర్వాత రిటైర్ అయిన ఉద్యోగులకు బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలి

### రిటైర్డ్ ఉద్యోగుల బెనిఫిట్స్ సాధన జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బెనిఫిట్స్ అందక అమరులైన వారికి కొవ్వొత్తులతో నివాళులు

### బెనిఫిట్స్ సాధన కమిటీకి సంఘీభావంగా కోదాడ రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ సంఘీభావం

### రిటైర్ అయిన ఉద్యోగులకు వెంటనే బెనిఫిట్స్ చెల్లించాలి

### రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ళ సీతారామయ్య,

### బెనిఫిట్స్ సాధన కమిటీ జిల్లా అధ్యక్షుడు పోనుగోటి కోటయ్య

**కోదాడ టౌన్,అక్టోబర్ 22 ( ప్రజా జ్యోతి):**

రిటైర్ అయిన ఉద్యోగులకు ప్రభుత్వం నిబంధనల ప్రకారం చెల్లించాల్సిన బెనిఫిట్స్ ను అదే నెలలో చెల్లించాలని రిటైర్డ్ ఉద్యోగుల






సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రావెళ్ల సీతారామయ్య, రిటైర్డ్ ఉద్యోగుల బెనిఫిట్స్ సాధన కమిటీ జిల్లా అధ్యక్షుడు పొనుగోటి కోటయ్యలు డిమాండ్ చేశారు. బుధవారం కోదాడ పట్టణంలో 2024 తర్వాత రిటైర్ అయి బెనిఫిట్స్ మంజూరు కాక ఆందోళనలతో మృతి చెందిన ఉద్యోగుల ఆత్మకు శాంతి చేకూరాలని కొవ్వొత్తులతో నివాళులర్పించి బాలుర ఉన్నత పాఠశాల నుండి రాజీవ్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం రిటైర్ అయిన ఉద్యోగులకు బెనిఫిట్స్ వెంటనే మంజూరు చేయకపోవడం మూలంగా కుమార్తెల వివాహాలకు, అనారోగ్య సమస్యల ఖర్చులకు కుటుంబ అప్పులకు డబ్బులు అందక రాష్ట్రవ్యాప్తంగా అనేకమంది మనోవేదనకు గురి అయి మృతి చెందుతున్నారు అన్నారు. ప్రభుత్వం వెంటనే బడ్జెట్ మంజూరు చేసి రిటైర్ అయిన ఉద్యోగులందరి బెనిఫిట్స్ ను వారి ఖాతాల్లో జమ చేయాలన్నారు లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలను ఉధృతం చేస్తామన్నారు. రిటైర్డ్ ఉద్యోగులకు ఉచితంగా నగదురహిత వైద్య సేవలు అమలు చేయడంతో పాటు ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. బెనిఫిట్స్ అందక ఆందోళన చెంది ప్రాణాల మీదికి తెచ్చుకోవద్దని తమకు అండగా నిలబడతామన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగుల బకాయిల సాధన కమిటీ కోదాడ డివిజన్ బాధ్యులు షేక్ బాలేమియా, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా కార్యదర్శి బొల్లు రాంబాబు, కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనెపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి రఘువర ప్రసాద్, భద్రారెడ్డి, హుస్సేన్, మణిరం, రమేష్ బాబు, బిక్షం, భ్రమరాంబ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు సద్వినియోగం చేసుకోవాలి..





## – జూలూర్ పిఎసిఎస్ చైర్మన్ అందెల లింగం యాదవ్

**భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి)**

రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలు సద్వినియోగం చేసుకోవాలని జూలూర్ పిఎసిఎస్ చైర్మన్ అందెల లింగం యాదవ్ అన్నారు. బుధవారం రోజున మండలంలోని జూలూరు పిఎసిఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రలు జూలూరు, అలీ నగర్, కప్రయపల్లి, పెద్ద రావులపల్లి, పిల్లాయిపల్లి, జగత్ పల్లి, పెద్దగూడెం గ్రామాలలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ అందెల లింగం యాదవ్, మండల ఏవో శైలజ, రికార్డ్ అసిస్టెంట్ వెంకటరెడ్డి, సీఈవో రెబ్బాస్ నరసింహ, డైరెక్టర్లు పాముకుంట్ల కిషన్, పెంటయ్య, దుర్గం శ్రీశైలం యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రేణిగుంట్ల లాలయ్య యాదవ్, కాంగ్రెస్ నాయకులు కాస్ల పాల్గొన్నారు.

# రైతుల శ్రేయస్సే ప్రభుత్వ ధ్యేయం:

## నిడమనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం

**నిడమానూరు, అక్టోబర్ 22(ప్రజాజ్యోతి)**





:రైతుల శ్రేయస్సే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని నిడమనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం అన్నారు. ఐకేపీ ఆధ్వర్యంలో బుధవారం ఊట్కూరు రైతు వేదిక వద్ద,మారుపాక గ్రామాలల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం, తహశీల్దార్ జంగాల కృష్ణయ్య లు కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. దళారులకు విక్రయించి నష్టపోకుండా కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకొని మద్దతు ధర ఏ గ్రేడ్ రూ.2389,బి గ్రేడ్ రెండో రకం రూ.2369 పొందాలని సూచించారు.ఐకేపీ కొనుగోలు కేంద్రాలకు సన్నరకం వరి పండించిన రైతులకు రూ.500/- బోనస్ ఇస్తున్నామన్నారు .రైతులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు.ఈకార్యక్రమంలో నిడమానూరు ఎంపీడీఓ భువనగిరి రమేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేరెడ్డి వెంకట్ రాహుల్ ,నందికొండ మట్టారెడ్డి, మాజీ సర్పంచ్ లు విజయ్, కాంగ్రెస్ యూత్ నాయకులు మేరెడ్డి వెంకట్ రెడ్డి,మాజీ సర్పంచ్ ముంగి శివమారయ్య,కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొండ శ్రీనివాస్ రెడ్డి, జానయ్య,వెంకన్న ,డిపిఎంశ్రీనివాస్ ,ఏపిఎం నరహరి,ఏఈవో,బిసి మల్లేశ్వరి,సిఆర్ పి రేణుకా, ,పాల్గొన్నారు.

# రామన్నపేట గురుకుల హాస్టల్ ఆకస్మిక తనిఖీలు

## – నిర్వహించిన సీనియర్ సివిల్ కోర్టు జడ్జి జి.సబిత

**రామన్నపేట, అక్టోబర్ 22 ప్రజా జ్యోతి**

మండల పరిధిలోని జనంపల్లి తెలంగాణ గురుకుల పాఠశాల, మండల కేంద్రంలోని ఎస్సీ బాలికల వసతి గృహం, బీసీ బాలిక వసతి గృహలను బుదవారం మండల న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్, సీనియర్ సివిల్ కోర్టు జడ్జి జి.సబిత ఆకస్మికంగా తనిఖీ లు నిర్వహించారు. అక్కడ విద్యార్థులకి, కల్పిస్తున్న వసతులు, సౌకర్యాలు, మౌలిక సదుపాయాల పరిశీలించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వారికి మధ్యాహ్న భోజన సదుపాయం ను వంటలను పరిశీలించారు. వసతి గృహం నందు విద్యార్థులు ఉపయోగించే వాష్ రూమ్, టాయిలెట్స్, డార్మెట్ హల్, క్లీనింగ్, అన్ని పరిశీలించి, విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎస్సీ హాస్టల్ నందు కిచెన్, విద్యార్థులకి భోజన సదుపాయం, పడక గదులు, ప్రాంగణ పరిసరాలు ప్రాంతాలు పరిశీలించారు. అనంతరం బీసీ బాలికల వసతి గృహం నందు ఆకస్మికంగా తనిఖీ చేసి హాస్టల్ అడ్మిషన్ వివరాలు, విద్యార్థులకి కల్పిస్తున్న వసతులు, సౌకర్యాలు, మౌలిక సదుపాయాల, పరిసర ప్రాంతాలు, వంట గది, డార్మెట్ రూమ్ లు పరిశీలించి, విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ సభ్యులు బత్తుల గణేష్, నాగేష్, పాఠశాల సిబ్బంది, కోర్టు సిబ్బంది, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# జనసేన పార్టీ రాష్ట్ర ఇంచార్జ్ శంకర్ గౌడ్ కు సన్మానం



**చౌటుప్పల్, అక్టోబర్ 22 ( ప్రజా జ్యోతి )**

: హైదరాబాద్ హిమాయత్ నగర్ టిటిడి దేవస్థానం ఎల్ఏసీ చైర్మన్ గా ఎన్నికైన తెలంగాణ రాష్ట్ర జనసేన పార్టీ ఇంచార్జ్ నేమూరు శంకర్ గౌడ్ ను మునుగోడు నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ రాష్ట్ర ఇంచార్జ్ శంకర్ గౌడ్ మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గంలో అత్యధిక సభ్యత్వాలు నమోదు చేసిన పర్నె శివారెడ్డి ని అభినందించారు. అలాగే మునుగోడు నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా కృషి చేయాలని ఆయన నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మునుగోడు నియోజకవర్గ నాయకులు పర్నే శివారెడ్డి, తోర్పునూరి లింగస్వామి, కొలుగూరి ప్రవీణ్, మెగావత్ బద్రి నాయక్, పెద్దగొని లింగస్వామి, చిన్నం ప్రశాంత్, చిన్నం రాజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# నాంపల్లి సిఐ ని మర్యాదపూర్వకంగా కలిసిన: వెంకట్రాములు

**చింతపల్లి అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి)**

నాంపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్(సిఐ)ని మర్యాదపూర్వకంగా కలసిన వ్యాపారవేత్త,బిఆర్ఎస్ నాయకులు వరికుప్పల వెంకట్రాములు.గురువారం నాడు వ్యాపారవేత్త వరికుప్పల వెంకట్రాములు నాంపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ (సిఐ)రాజుని మర్రిగూడ పోలీస్టేషన్ లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు.ఈ సందర్భంగా వెంకట్రాములు మాట్లాడుతూ చింతపల్లి మండలంలోని పార్టీలకు అతీతంగా వచ్చిన పిర్యాదులను సమన్వయంతో పరిష్కరిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## స్వంతంత్ర సమరయోధుడు అష్ఫాకుల్లా ఖాన్ జయంతి వేడుకలు

కోదాడ టౌన్, అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి):
కోదాడ పట్టణంలోని ఉర్దూఘర్ షాది ఖానా లో స్వంతంత్ర సమరయోధుడు అష్ఫాకుల్లా ఖాన్ జయంతి వేడుకలు పట్టణ ఉపాధ్యక్షులు అలీ భాయ్, జహీర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కోదాడ నియోజకవర్గ ముస్లిం మైనార్టీ డివిజన్ అధ్యక్షులు ఎస్కే భాజన్ ,పట్టణ ముస్లిం మైనార్టీ అధ్యక్షులు ఎస్దాని,మాజీ కౌన్సిలర్లు కాజా, ముస్లిం మైనార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బాబా మండల అధ్యక్షుడు ఖలీల్ ,షఫీ కిసాన్ సెల్అధ్యక్షులు ముస్తఫా మైనారిటీ ఉపాధ్యక్షులు కాసిం భాయ్ ఎంఐఎం పార్టీ నాయకులు రఫీ, దాదావలి మాజీ గ్రంథాలయ చైర్మన్ రహీం మాజీ కో ఆప్షన్ బాగ్దాద్ పాల్గొన్నారు.



# పలు గ్రామాలలో ఐకెపి సెంటర్ల ను ప్రారంభించిన ఎమ్మెల్యే మందుల సామేల్

**అడ్డగూడూరు 22 అక్టోబర్ (ప్రజా జ్యోతి):**

అడ్డగూడూరు పరిధిలోని గ్రామాలలో ధర్మారం, చౌళ్ళరామారం,కోటమర్తిగ్రామాలలో ఐకెపి సెంటర్లను తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు



ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళారుల మాయ మాటలు నమ్మి మోసపోవద్దని రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని అన్నారు.ప్రభుత్వం ధర ప్రతి ఒక కింటాకి 2389 రు"చొప్పున ప్రభుత్వం చెల్లిస్తుందని అన్నారుఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు,ఎంపీడీవో శంకరయ్య,ఎమ్మార్వో శేషగిరిరావు,ఏపీఎం కళావతి,సింగల్ విండో చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి,వైస్ చైర్మన్ చెడే చంద్రయ్య,కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాశం సత్యనారాయణ,పార్టీ మండల అధ్యక్షుడు నిమ్మనగోటి జోజి,రాష్ట్ర నాయకులు ఇటికాల చిరంజీవి,బాలే%శీ%ల సైదులు మోత్కూర్ మార్కెట్ డైరెక్టర్లు బలే%శీ%ల విద్యాసాగర్,చిత్తలూరి సోమయ్య,కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాచకొండ రమేష్ గౌడ్,వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు చిత్తలూరి సోమనారాయణ మంటిపల్లి గంగయ్య,ఆజింపేట బొమ్మగాని సైదులు,పార్టీ నాయకులు,కార్యకర్తలు మహిళలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నాలుగు ఆటోలు సీజ్....

# ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్

**నిడమనూరు,అక్టోబర్22(ప్రజా జ్యోతి):**

పరిమితికి మించి ఆటోలో ప్రయాణికులను తరలిస్తున్న నాలుగు ఆటోలను సీజ్ చేసినట్లు నిడమానూరు ఎస్ఐ సురేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లగొండ జిల్లా ఎస్పీ పవార్ చంద్ర ఆదేశాలకు మేరకు బుధవారం



కోదాడ-జడ్చర్ల హైవే పై నిడమానూరులో పరిమితికి మించి అతివేగంగా అజాగ్రత్తగా నడుపుతు ప్రయాణికులను తరలిస్తున్న 4 ఆటోలను నిడమనూరు ఎస్ఐ , సిబ్బందితో కలిసి ఆటోలను పట్టుబడి చేయడంతో పాటు ఆటో డ్రైవర్ ల పై కేసు నమోదు చేయడంతో పాటు నాలుగు ఆటోలను సీజ్ చేసినట్లు పేర్కొన్నారు. అనంతరం ఎస్ఐ సురేష్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలకు ఎవరు గురి కాకుండా ఉండాలని ఆటో డ్రైవర్ల కి కౌన్సిలింగ్ ఇచ్చారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

## ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలి

## ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు పక్కాగా ఉండాలని

## రైతులు సరైన తేమ శాతంతో కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకురావాలి





## ధాన్యం ఎగుమతి, దిగుమతులను వేగవంతం చేయాలని, రైస్ మిల్లర్లు లోడింగ్ అన్లోడింగ్ లో జాప్యం చేయవద్దు

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి ప్రతినిధి):**



వర్షం కారణంగా ధాన్యం తడవకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. బుధవారం ఆమె నల్గొండ మండలం, ముషంపల్లి, జికె అన్నారం గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైతులు సరైన తేమ శాతంతో కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకొని వస్తే వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలన్నారు. ఒకవేళ తేమ, తాలు, తరుగు తదితర కారణాలవల్ల కొనుగోలు కేంద్రాలలో దాన్యం ఉండాల్సి వస్తే



వర్షానికి తడవకుండా అవసరమైన టార్పాలిన్లు, ఇతర అన్ని ఏర్పాట్లు పక్కాగా ఉండాలని చెప్పారు. ఎట్టి పరిస్థితులలో దాన్యం తడవకుండా చూసుకోవాలని, ఈ విషయంలో రైతులు సైతం ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, రైతులు ధాన్యం వద్దే ఉండి తడవకుండా చూసుకోవాలని చెప్పారు. అనంతరం జిల్లా కలెక్టర్ కనగల్ మండలం, పర్వతగిరి గ్రామంలోని వెంకట సాయి రైస్ మిల్లును తనిఖీ చేసి ధాన్యం ఎగుమతి, దిగుమతులను వేగవంతం చేయాలని, లోడింగ్ అన్లోడింగ్ లో జాప్యం చేయవద్దని వర్షం వస్తే ఇబ్బంది అవుతుందని అన్నారు. ఇక్కడ హమాలీల సంఖ్య తక్కువగా ఉన్నదని తెలుసుకొని తక్షణమే ఎక్కువ మంది హమాలీలను ఏర్పాటు చేసి అన్లోడింగ్ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జే .శ్రీనివాస్, నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, ధాన్యం సేకరణ నల్గొండ జిల్లా ప్రత్యేక అధికారి నాగేశ్వరరావు, మార్కెటింగ్ శాఖ ఏడి ఛాయాదేవి, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ గోపికృష్ణ, జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేష్, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, జిల్లా సహకార అధికారి పత్యా నాయక్, కనగల్ తహసిల్దార్ పద్మ, తదితరులు ఉన్నారు.



# ఘనంగా శ్రీ సుదర్శన, భూ వరాహ, లక్ష్మీనరసింహ యాగం, స్వామి వారి కళ్యాణ మహోత్సవం......

**రాజాపేట, అక్టోబర్ 22, (ప్రజా జ్యోతి)**

రాజపేట మండల కేంద్రానికి చెందిన ఎస్వీ గ్రూప్స్ బిల్డర్స్ డెవలపర్స్ ఎండి పుల్లూరు ఉపేందర్, సూర్య కళ దంపతులు బుధవారం నిర్వహించిన శ్రీ సుదర్శన, భువరాహ, లక్ష్మీనరసింహ యాగం శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి కళ్యాణ మహోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి. ఘట్కేసర్ సమీపంలోని యాంనాంపేట లోని ఎస్. వి. గరుడ అపార్ట్మెంట్లో ఉదయం నుంచి సాయంత్రం వరకు పూజా కార్యక్రమాలు స్వాతి రోజు విశేషంగా జరిగాయి. విశ్వక్సేన ఆరాధన, కంకణా ధారణ స్వస్తివాచనం, నవగ్రహ మంట పారాధన, సుదర్శన వారాహ శ్రీ నరసింహ శ్రీ యంత్రం ఆరాధన, నక్షత్ర కలశారాధన, ఆదిలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీ నరసింహ స్వామి తిరుమంజనం పంచామృతాభిషేకాలు, మలాపకర్ష కన్నప మహోత్సవం, విశ్వక్సేన, నవగ్రహ, దీపాలక హోమం, సుదర్శన, మహాలక్ష్మి భూవరహ, నరసింహ, శత్రుంజయ, మృత్యుంజయ, అరుణ విమోచన మహాయాగం, చెంచులక్ష్మి, ఆదిలక్ష్మి సమేత శ్రీ నృసింహస్వామి వారి దివ్య కళ్యాణోత్సవం, మా నివేదన, మహారాధన, మంత్రపుష్పం నీరాజనం చతుర్వేది స్వస్తి వేద ఆశీర్వచనం, తీర్థ ప్రసాద వితరణ సామూహిక భోజన తాంబూలాల నిర్వహణ కార్యక్రమాలు జరిగాయి. పుల్లూరు



ఉపేందర్ సూర్య కళ చరణ్ శ్రీజ కుటుంబ సభ్యులు కార్యక్రమాన్ని నిర్వహించగా, శ్రీ స్వామి వారి జన్మ నక్షత్రం స్వాతి రోజు 108 వరుస కళ్యాణోత్సవాల నిర్వాణ కార్యక్రమంలో భాగంగా 47వ కళ్యాణోత్సవం నిర్వహించినట్లు శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఉపాసకులు సోమిశెట్టి నాగరాజు స్వామి తెలిపారు. కార్యక్రమం నిర్వహణ సందర్భంగా ప్రాంతమంతా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. కార్యక్రమానికి విచ్చేసిన భక్తజనులు జన్మధన్యంగా భావించారు. రాజపేటకు చెందిన పలువురు నాయకులు యువకులు వ్యాపారస్తులు పుల్లూరు ఉపేందర్ ను సత్కరించారు.

# జాబ్ మేళా నునిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి

**మునగాల ఎస్ఐ బి ప్రవీణ్ కుమార్**



**మునగాల అక్టోబర్ 22 ప్రజా జ్యోతి**

ఈ నెల 25న హుజూర్ నగర్ జరగనున్న జాబ్ మేళాను మునగాల మండల వ్యాప్తంగా ఉన్న నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి బుధవారం ఒక ప్రకటనలో మునగాల ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ మేళాలో సుమారు 150 కంపెనీలు పాల్గొని, సుమారు 5000 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నాయని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని మునగాల మండల వ్యాప్తంగా ఉన్న నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# బహుగొప్పదీ... స్వాములకు సేవా కార్యక్రమం

### - సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్

### అయ్యప్ప ఆలయం లో మహా అన్నధాన కార్యక్రమం ప్రారంభం

### వేలాదిగా తరలి వచ్చిన భక్తులు

**మిర్యాలగూడ, అక్టోబర్ 22,( ప్రజాజ్యోతి ):**

మిర్యాలగూడ పట్టణంలోని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప ఆలయంలో



బుధవారం మహా అన్నదాన కార్యక్రమాన్ని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ ప్రారంభించారు. పవిత్ర కార్తీక మాసాన్ని పురస్కరించుకుని 41 రోజులపాటు వివిధ మాలాధారణ చేసిన స్వాములకు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అనవాయితీగా చేపట్టే ఈ కార్యక్రమానికి విచ్చేసిన సబ్ కలెక్టర్ అమిత్ శాస్త్రోక్తంగా దేవాలయంలో గురుస్వాములు నిర్వహించిన పూజలలో పాల్గొన్నారు. అనంతరం అయ్యప్ప,శివ,ఆంజనేయ భవాని తదితర మాలాధారణ చేసిన స్వాములు సుమారు 2వేల మందికి అన్న ప్రసాద వితరణ కార్యక్రమ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మిక చింతన ఉండటం వలన భక్తి భావంతో పాటు క్రమశిక్షణ, క్షమా దయ గుణాలు అలవడతా యన్నారు. నిత్యం వేలాదిమంది స్వాములకు అన్నప్రసాద వితరణ చేపట్టటం గొప్పదన్నారు.

యాదృచ్ఛికంగా పవిత్ర కార్తీక మాసం మొదటి రోజే ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాధవి దంపతుల వివాహ వార్షికోత్సవం కావడంతో వారి పేరిట కార్యక్రమంనిర్వహిం చడం



అభినందనీయమన్నారు. భగవంతుని కృపతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్ణాటి రమేష్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు ధీరావత్ స్కైలాబ్ నాయక్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిల శ్రీనివాస్, డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలు, పులిమేడు ఆశ్రమ గురుస్వామి దేశిడి శేఖర్ రెడ్డి, దేవాలయ కమిటీ చైర్మన్ ముక్కపాటి వెంకటేశ్వరరావు,శాగ జలంధర్ రెడ్డి, గోదాల జానకి రామ్ రెడ్డి, గుడిపాటి నవీన్, ధనావత్ సిద్దు నాయక్, కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# యువకుడి ఆత్మహత్య

రాజాపేట, అక్టోబర్ 22, (ప్రజా జ్యోతి) యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన బుధవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రాజపేట మండలం కొండ్రెడ్డిచెర్వు గ్రామానికి చెందిన కర్రె మహేష్ (22) మంగళవారం రాత్రి చీరతో గదిలో ఉరేసుకొని చనిపోయాడు. మృతుని తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని



దర్యాప్తు చేస్తున్నారు. మహేష్ మృతితో గ్రామంలో విషాదఛాయలుముకున్నాయి. మహేష్ భౌతికకాయాన్ని సొంత ఊరికి తరలిస్తుండగా మార్గం గుండా రాజపేట మండల కేంద్రంలో భౌతిక కాయం తో మృతుని స్నేహితులు ప్రదర్శనగా వెళ్లడం అందరిని కలిచివేసింది.

# పాత పద్ధతిలోనే లోకల్ బాడీ ఎలక్షన్లు నిర్వహించాలి

**మునగాల అక్టోబర్ 22 ప్రజా జ్యోతి**



పాత పద్ధతిలోనే లోకల్ బాడీ ఎన్నికలు నిర్వహించాలని మునగాల మండలం బీసీ సంఘం అధ్యక్షులు చింతకాయల నాగరాజు ప్రభుత్వాన్ని కోరారు. మునగాల మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 42% రిజర్వేషన్ ఇవ్వాల్సింది విద్యా ఉద్యోగ రంగాల్లో ఇస్తేనే పేద మధ్యతరగతి నిరుద్యోగులకీ మేలు చేసినట్టు అవుతుంది. 2018 లోకల్ బాడీ ఎలక్షన్లలో 50% పైగా బీసీలు పోటీ చేశారు. గతంలో ఏ ప్రభుత్వం బీసీల కోసం చేయని సాహసం కాంగ్రెస్ ప్రభుత్వంచేసింది. కానీ లోకల్ బాడీలో ఇచ్చినందువల్ల బీసీలకు ఒరిగేదేమీ లేదు. గతంలో ఓడిపోయిన ఎంపీటీసీ సర్పంచ్ అభ్యర్థులు పాత రిజర్వేషన్ ఉంటుందని ఏడు సంవత్సరాలుగా కుటుంబాలను వదిలి పండుగలు, వివిధ సామాజిక కార్యక్రమాలకు అనేక సందర్భాలలో ఖర్చుపెట్టుకుంటూ వస్తున్నారు. ఇప్పుడు ఒకేసారి రిజర్వేషన్ మారుస్తామని అంటే వాళ్ల పరిస్థితి ప్రస్తుతం గ్రామాల పరిస్థితిని కూడా అర్థం చేసుకొని పాత పద్ధతిలోనే ఎలక్షన్ నిర్వహించాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నామన్నారు.

# బార్ కౌన్సిల్ లో బాధ్యతాయుతమైన మార్పు తీసుకొస్తా

## - హైకోర్టు న్యాయవాది పోదిశెట్టి శ్రీనివాస్

## మిర్యాలగూడ కోర్టు సముదాయంలో ఎన్నికల ప్రచారం

**మిర్యాలగూడ, అక్టోబర్ 22,( ప్రజాజ్యోతి ):**





తనను ఎన్నికల్లో గెలిపిస్తే బార్ కౌన్సిల్ లో బాధ్యతాయుతమైన మార్పులు తీసుకొస్తానని హైకోర్టు న్యాయవాది పొదిశెట్టి శ్రీనివాస్ అన్నారు.తెలంగాణ బార్ కౌన్సిల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం శ్రీనివాస్ మిర్యాలగూడ బార్ అసోసియేషన్ లో ప్రచారం నిర్వహించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నేతి సత్యనారాయణ , జనరల్ సెక్రెటరీ అలుగుబెల్లి భూపతి రెడ్డి శ్రీనివాస్ కు ఘన స్వాగతం పలికారు, రాష్ట్ర బార్ కౌన్సిల్ నెంబర్ గా పోటీలో నిలిచినందున మిర్యాలగూడ కోర్టుకు సంబంధించిన న్యాయవాదులను తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని వేడుకున్నారు, తనకు ఓటు వేసి గెలిపిస్తే న్యాయవాదుల అకాడమీ ఏర్పాటుకు కృషి చేస్తానని తెలియజేశారు. దీనితోపాటు బార్ కౌన్సిల్ ఆదాయ,వ్యయ లెక్కలు చూయించే విధంగా బాధ్యతా యుతమైన మార్పులు తీసుకొస్తానని అన్నారు. ఈ కార్యక్రమం లో న్యాయవాదులు గోదాల వెంకట్ రెడ్డి ఏ జి పి, సుదర్శనం రాంబాబు , కరణం లింగయ్య ,కొంక వెంకన్న,చెలిమెల పద్మయ్య,మేక కుమార్ రెడ్డి, ధూపాటి ముట్టయ్య, ఎండి ఇబ్రహీం,మంద సైదులు,అలుగుబెల్లి సామ్రాజ్యం, రాయారపు భాస్కర్, కంది బండ శ్రీనివాస్, డి రాజశేఖర్ నాయక్,కళ్యాణ్ బాబు, బత్తుల రమణ, ఈశ్రం కరుణాకర్, పెద్దమాం కిరణ్ పాల్గొన్నారు.

# డాక్టర్ అడ్వైస్ ప్రిస్క్రిప్షన్ ఉంటేనే మందులు ఇవ్వాలి

## ఫార్మసిస్ట్ సంక్షేమ సంఘ అధ్యక్షులు ఆలేటి మహేష్

**మునగాల అక్టోబర్ 22 ప్రజా జ్యోతి**



డాక్టర్ అడ్వైస్ ప్రిస్క్రిప్షన్ ఉంటే మాత్రమే ఇవ్వాలనీ,ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు ఇచ్చి ఇబ్బందులకు గురి కావద్దని కోదాడ మరియు మునగాల మండల ఫార్మసిస్ట్ సంక్షేమ సంఘ అధ్యక్షులు ఆలేటి మహేష్ మెడికల్ షాపు యజమానులకు కోరారు. తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల జరిగిన ఈగిల్ ఫోర్స్ నల్లగొండ జిల్లా పోలీస్ మధుర కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ సమీపంగా నిర్వహించినటువంటి ఆపరేషన్ లో ( స్పైస్మో ప్రాగ్జివన్ ప్లస్ మరియు ట్రెమిడాల్ వంటి మాత్రలు) అక్రమ విక్రయాలు బయటపడడం జరిగింది. కావున అందరూ షెడ్యూల్ హెచ్ మరియు షెడ్యూల్ హెచ్ వన్ మందులు ఎల్లప్పుడూ డాక్టర్ అడ్వైస్ ప్రిస్క్రిప్షన్ ఉంటే మాత్రమే ఇవ్వాలి, ప్రిస్క్రిప్షన్ రిజిస్టర్లు హెచ్ వన్ రిజిస్టర్ సరిగా నమోదు చేయాలని ఇన్వాయిసులు మరియు బిల్ బుక్ లో సక్రమంగా ఉండేలా చూసుకోవాలని అనుమానస్పద వ్యక్తులు లేదా యువత నుండి రకరకాల మందుల కోసం డిమాండ్ వస్తే జాగ్రత్త వివరించాలి ఏమైనా అక్రమ చర్యలు లేదా దుర్వినియోగం జరిగినట్లయితే సంబంధిత డ్రగ్ ఇన్స్పెక్టర్ లేదా పోలీస్ అధికారులకు సమాచారం అందించాలి. ఒకవేళ అక్రమాలకు పాల్పడితే సంబంధిత షాప్ సీజ్ చేసి డ్రగ్ లైసెన్స్ ను రద్దు చేయడం జరుగుతుంది కావున ఎన్ డి పి ఎస్ చట్టం ప్రకారం కేసులు నమోదయ్యే అవకాశం ఉంది కావున కెమిస్ట్రీ అండ్ డ్రగ్ కాస్మోటిక్ అక్ట్ ప్రకారం నియమ నిబంధాలు పాటించి వ్యాపారం చేసుకోవాల్సిన వ్యాపారులను కోరారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**కోదాడ టౌన్,అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి):**





ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి అని జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు అన్నారు. బుధవారం మండల పరిధిలోని యర్రవరం పిఎసిఎస్ పరిధిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి ఆయన మాట్లాడారు. రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని సూచించారు. రైతులు ధాన్యం అమ్మడానికి ఇబ్బంది పడకూడదని రాష్ట్ర ప్రభుత్వం ముందుగానే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిందని తెలిపారు.పలువురు నాయకులు మాట్లాడుతూ మంగళవారం కురిసిన అకాల వర్షానికి మండలం లో వరి పంట నేలకొరిగిందని దానికి తక్షణమే అధికారులు స్పందించి నష్టపరిహారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తుమాటి వరప్రసాద్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఈర్ల సీతరామిరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ నలజల శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ కొప్పుల సుభాష్ రెడ్డి, డైరెక్టర్లు మ%శీ%దది శ్రీను, గుగులోతు రవి, బాదిని శ్రీను, వాంకోదోడోత్ సైదా, మాజీ పిఎసిఎస్ చైర్మన్ కొప్పల శ్రీనివాస్ రెడ్డి, డిసిసి మాజీ చైర్మన్ కోటిరెడ్డి, అన్నెం వెంకట్ రెడ్డి, బానోత్ అంబేద్కర్, ఏఈఓ సల్మా, సీఈవో మౌలాలి, గ్రామ శాఖ అధ్యక్షుడు షేక్ లతీఫ్, వేమూరి మధు తదితరులు పాల్గొన్నారు.

# అడవి బిడ్డల హక్కుల కోసం పోరాడిన యోధుడు కొమరం భీం

**మిర్యాలగూడ, అక్టోబర్ 22,( ప్రజాజ్యోతి ):**

అడవి బిడ్డల హక్కుల కోసం పోరాడిన యోధుడు కొమరం భీం అని బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్, బిసి జేఏసీ కో కన్వీనర్ చేగొండి మురళీ యాదవ్ లు అన్నారు. కొమరం భీమ్ 124వ జయంతి సందర్భంగా బుధవారం మిర్యాలగూడలోని మెరెడ్డి రాంచంద్రరెడ్డి గ్రంథాలయంలో ఆయన చిత్రపటానికి పూలదండ వేసి నివాళు లు అర్పించారు.గిరిజన బిడ్డల హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేసిన యోధుడు కొమరం భీం అని చెప్పారు. నిజాం నవాబుల పాలనలో రజాకార్లకు వ్యతిరేకంగా ఉద్యమించిన నాయకుడు కొమరం భీమ్ అని అన్నారు.జల్ జంగల్, జమీన్ నినాదం ఇచ్చి అడవి బిడ్డలకు ఐక్య హాక్కులను సాధించారన్నారు.బానిస సంకెళ్లను తెంచడం కోసం ఉద్యమించి జీవితాన్ని త్యాగం చేసిన వీర తెలంగాణా యోధుడని కొనియాడారు. ఆయన స్ఫూర్తితో సమస్యలపై పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలోకువ ృరికు ంట్లసుధాకర్,రమేష ్,మధు,బాలరాజు, పందు ,సురేష్,సత్యనారాయణ,సీతారాం, సైద తదితరులు పాల్గొన్నారు.



# యూడైస్ లో పేరుంటేనే వార్షిక పరీక్షలు

## మండల విద్యాధికారి పిడతల వెంకటేశ్వర్లు

**మునగాల అక్టోబర్ 22( ప్రజా జ్యోతి)**

యూనిఫైడ్ డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేషన్ సిస్టం ఫర్ ఎడ్యుకేషన్ (యూడైస్) లో విద్యార్థుల పేరు ఉంటేనే వార్షిక పరీక్షలు రాసేందుకు అవకాశం ఉంటుందని మండల విద్యాధికారి పిడతల వెంకటేశ్వర్లు తెలిపారు. యూడైస్ లో పేరు నమోదు తప్పనిసరిగా ఉండేలా పాఠశాలల యాజమాన్యాలు సరి చూసుకో వాలని సూచించారు. ఈ విధానం ప్రస్తుతం పదో తరగతిలో అమలవుతోంది. ఇంటర్లోనూ దీన్ని అమలు చేసేందుకు అధికారులు యోచిస్తున్నట్లు తెలిసింది. కొంత మంది విద్యార్థులు పాఠశాలలకు వస్తు న్నప్పటికీ వారి పేరు యూడైస్ లో నమోదు కావడంలేదని అధికారుల దృష్టికి వచ్చినట్లు తెలిసింది. ప్రతి విద్యార్థి యూడైస్ లో నమోదై ఉండా లని అధికారులు సూచిస్తున్నారు. యూడైస్ లో పేరు నమోదైతే ఆ విద్యార్థికి పెన్ (పర్మినెంట్ ఎడ్యుకేషన్ నంబర్) నంబర్ జారీ అవు తోంది. ఆ తర్వాత అపార్ (ఆటోమేటెడ్ పర్మినెంట్ అకాడమిక్ అకౌం ట్ రిజిస్ట్రీ) ఐడీ జనరేట్ అవుతోందని అధికారి తెలిపారు. దీనిద్వారా విద్యార్థుల సమాచారం డీజీ లాకర్ లో పొందుపర్చే వీలుంటోందని, ఇప్పటి వరకు రాష్ట్రంలో 64 శాతం మంది అపార్ ఐడీ పొందారని అన్నారు.

# ప్రతి ఒక్కరు భీమా పథకంలో చేరి ప్రయోజనం పొందాలి

**- మున్సిపల్ కమిషనర్ జి.శ్రీనివాస్**

**రైస్ మిల్లర్స్, వ్యాపారస్తులతో సమావేశం**



**మిర్యాలగూడ, అక్టోబర్22,( ప్రజాజ్యోతి ):**

పట్టణంలోని ప్రతి ఒక్కరు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకంలో చేరి రక్షణ పొందాలని మున్సిపల్ కమిషనర్ జి. శ్రీనివాస్ కోరారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశాల మేరకు పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ(మెప్మా) ఆధ్వర్యంలో బుధవారం మున్సిపల్ కార్యాలయంలో రైస్ మిల్లర్స్, వ్యాపారస్తులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంవత్సరానికి కేవలం 20 రూపాయలు చెల్లిస్తే, రెండు లక్షల ప్రమాద బీమా కవరేజ్ ఉన్న ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకం ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలన్నారు. మిల్లర్లు,షాపు యజమానులు వారి వద్ద పనిచేస్తున్న ప్రతి ఒక్కరినీ భీమా పథకంలో భాగస్వాములను చేయాలన్నారు. సంవత్సరానికి కేవలం 20 రూపాయలు చెల్లించి ప్రతి సంవత్సరం రెన్యువల్ చేసుకోవాలని కోరారు. పథకంలో చేరేందుకు మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దీంతోపాటు మిర్యాలగూడ ను ప్లాస్టిక్ రహిత పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు సహకరించేలా ప్లాస్టిక్ వస్తువులను వినియోగించరాదని కోరారు. దుకాణాలలో ప్లాస్టిక్ కవర్ల నిషేధం పై తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెప్మా అధికారి బక్కయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన వైద్య సేవలు అందించాలి

**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**



**సూర్యాపేట కలెక్టరేట్,అక్టోబర్ 22(ప్రజాజ్యోతి)**

:ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే పేదవారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని రాష్ట్ర నీటిపారుదల,పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి నూతనంగా నియామకమైన వైద్యాధికారులకు సూచించారు.పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో జాతీయ ఆరోగ్య మిషన్ ద్వారా నియామకమైన వైద్యాధికారులు డాక్టర్ ఎస్.సాయి కృష్ణ,డాక్టర్ ఎన్.అమూల్య,డాక్టర్ బి.ప్రణీత్ నాయక్,డాక్టర్ ప్రతిమకు నియామక పత్రాలను కలెక్టరేట్ లో బుధవారం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్,ఎస్పీ కె.నరసింహ,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువత కోసమే మెగా జాబ్ మేళా

**పాల్గొననున్న 250 ప్రముఖ కంపెనీలు**

**క్యూఆర్ కోడ్ ద్వారా ఇప్పటి వరకు 12500 మంది రిజిస్ట్రేషన్**

**నేరుగా కూడా హాజరు కావచ్చు**

**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 22(ప్రజాజ్యోతి)**

:గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువతకు పెద్ద మొత్తంలో ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించేందుకు గాను ఈ నెల 25న హుజూర్ నగర్ లో మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర నీటిపారుదల,పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.ఉమ్మడి నల్గొండ జిల్లాలోని ఇంజనీరింగ్,ఐటిఐ,పాలిటెక్నిక్,డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్స్,యాజమాన్యాలు ఎక్కువ మంది నిరుద్యోగ యువత జాబ్ మేళాకు హాజరయ్యే విధంగా చూడాలని కోరారు.బుధవారం కలెక్టరేట్ లో ఉమ్మడి నల్గొండ జిల్లా ఇంజనీరింగ్,డిగ్రీ,పాలిటెక్నిక్,ఐటిఐకళాశాలల ప్రిన్సిపాల్స్,కరస్పాండెంట్లతో జాబ్ మేళాపై ఏర్పాటు చేసిన ముందస్తు సమావేశంలో మంత్రి మాట్లాడారు.గ్రామీణ ప్రాంతాలలో ఆర్థికంగా వెనుకబడిన వారు ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి పిల్లలను ఉన్నత చదువులు చదివిస్తున్నారని,అయితే ఉద్యోగ అవకాశాలు లేకపోవడం,అవగాహన రాహిత్యం వల్ల వారు ఉద్యోగ అవకాశాలను అందుకోలేకపోతున్నారని అన్నారు.దీనిని దృష్టిలో ఉంచుకొని ఉమ్మడి నల్గొండ నిరుద్యోగ యువతకు మంచి అవకాశాలు కల్పించాలన్న ఉద్దేశంతో మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.తమ ప్రభుత్వం ప్రభుత్వ,ప్రైవేటు రంగాలలో ఎక్కువ మంది నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలన్న దృఢ సంకల్పంతో ఉందని తెలిపారు.గడచిన 20 నెలల్లో రాష్ట్ర వ్యాప్తంగా 70 నుండి 75 వేల మందికి కొత్త ఉద్యోగాలు కల్పించామని,పరిశ్రమల ద్వారా ఉద్యోగావకాశాలు కల్పించేందుకు జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో రాష్ట్రానికి పెట్టుబడులను ఆహ్వానిస్తున్నట్లు వెల్లడించారు.హుజూర్ నగర్ లో నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళాకు సుమారు 250 ప్రముఖ పారిశ్రామిక కంపెనీలు హాజరు కానున్నయని,క్యూఆర్ కోడ్ ద్వారా ఇప్పటి వరకు 12500 మంది ఉద్యోగాల కోసం రిజిస్టర్ చేసుకున్నారని,రిజిస్టర్ చేసుకొనని వారు కూడా ఈ జాబ్ మేళాకు హాజరు కావచ్చని తెలిపారు.5 కాపీల రెజ్యూమ్,రెండు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలతో జాబ్ మేళాకు రావాలని,వచ్చే వారి కోసం అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు.సింగరేణి కాలరీస్,పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో పనిచేసే డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ ఆఫ్ తెలంగాణ సహకారంతో ఈ జాబ్ మేళా నిర్వహించనుండగా జాబ్ మేళాకు వచ్చే వారి కోసం స్వర్ణ వేదిక ఫంక్షన్ హాల్ లో ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం, అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నామని, అందువల్ల ఆయా కళాశాలల యాజమాన్యాలు ఎక్కువ మంది నిరుద్యోగ యువత ఉద్యోగాలు పొందేలా అవగాహన కల్పించడమే కాకుండా, రిజిస్ట్రేషన్ చేయించాలని కోరారు.జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ హుజూర్ నగర్ లో నిర్వహిస్తున్న జాబ్ మేళా సూర్యాపేట జిల్లా నిరుద్యోగ యువతకే కాకుండా, ఉమ్మడి నల్గొండ జిల్లా నిరుద్యోగ యువతకు ఒక చక్కని అవకాశం అని,అందువల్ల ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ తెలంగాణ డైరెక్టర్ రాజేశ్వర్ రెడ్డి,మంత్రి ఓఎస్డి ప్రవీణ్ మాట్లాడారు.పలువురు ఇంజనీరింగ్,డిగ్రీ కళాశాలల ప్రిన్సిపల్స్ ప్రతినిధులు మాట్లాడుతూ హుజూర్ నగర్ లో నిర్వహించనున్న మెగాజాబ్ మేళాకు స్పందన బాగుందని, తమవంతుగా ఎక్కువమంది నిరుద్యోగ యువతను జాబ్ మేళాకు పంపించేలా సోషల్ మీడియా, ఎస్ఎంఎస్ ద్వారా సమాచారాన్ని అందించడమే కాకుండా అన్ని రకాలుగా అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.జిల్లా ఎస్పీ నరసింహ,అడిషనల్ కలెక్టర్ కె. సీతారామారావు, సింగరేణి కాలరీస్ కంపెనీ ప్రతినిధులు శ్రీధర్, చందర్,డీట్ ప్రతినిధి వంశీ, ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి,నాయకులు పోతు భాస్కర్, లక్ష్మీనారాయణ రెడ్డి, చకిలం రాజేశ్వరరావు, జిఎం ఇండస్ట్రీస్ సీతారాం నాయక్, డిగ్రీ,ఇంజనీరింగ్ , పాలిటెక్నిక్,ఐటిఐ కళాశాలల ప్రిన్సిపాల్స్,కరస్పాండెంట్స్ తదితరులు పాల్గొన్నారు.



# లక్ష్యాన్ని మించి విద్యుత్ ఉత్పత్తి

**విద్యుత్ అధికారులను అభినందించిన**

**ఐడల్ డైరెక్టర్ అజయ్ కుమార్**



**నాగార్జునసాగర్ అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి)**

నాగార్జునసాగర్ ఎడమ కాలువ లక్ష్యాన్ని మించి విద్యుత్ ఉత్పత్తి చేసినట్లు జెన్కో సి ఈ మంగేష్ కుమార్ తెలిపారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగార్జునసాగర్ ఎడమ కాలువపై ఉన్న విద్యుత్ కేంద్రంలో ఈ ఏడాది లక్ష్యాన్ని మించి విద్యుత్ ఉత్పత్తి చేశామన్నారు,70 మిలియన్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యం కాగా మంగళవారం రాత్రికి ఆ లక్ష్యానికి మించి విద్యుత్ ఉత్పత్తి నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు,బుధవారం విద్యుత్ కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఐడల్ డైరెక్టర్ అజయ్ కుమార్ పాల్గొని కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు,అనంతరం జెన్కో విద్యుత్ ఉత్పత్తి అధికారులను సిబ్బందిని ఆయన అభినందించారు,ఈ సందర్భంగా ప్రధాన జలవిద్యుత్ కేంద్రం దిగువ భాగంలో ఉన్న కృష్ణానది నుంచి రివర్స్ పంపింగ్ నిర్వహించే ప్రాంతాలలో అడ్డుగా ఉన్న గుట్టలను రాళ్లను ఆయన పరిశీలించారు,ఈ కార్యక్రమంలో జెన్కో ఎస్ఈలు,రామకృష్ణారెడ్డి,రఘురాం,ఈఈ శ్రీధర్,ఏడి నరసింహారెడ్డి,జన్కో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పించేందుకే మెగా జాబ్ మేళా

## నిరుద్యోగ యువత అధిక సంఖ్యలో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలి

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి




సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 22(ప్రజాజ్యోతి):






గ్రామ పాలనాధికారులు,గ్రామ పోలీస్ అధికారులు గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువత ఈ నెల 25న హుజూర్ నగర్ లో నిర్వహించే మెగా జాబ్ మేళాకు ఎక్కువ సంఖ్యలో హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర నీటిపారుదల ,పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి కోరారు.సమాజంలో అతిపెద్ద సమస్యగా మారిన నిరుద్యోగ సమస్యను తమవంతుగా కొంతవరకైనా తీర్చాలన్న ఉద్దేశంతో ఉమ్మడి నల్గొండ జిల్లా నిరుద్యోగ యువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించే నిమిత్తం హుజూర్ నగర్ లో ఈ నెల 25న జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.బుధవారం ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి ఆర్డీవోలు, తహసిల్దార్లు, వ్యవసాయ విస్తరణ అధికారులు, ఎంపిడిఓలు, గ్రామ పాలనాధికారులు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పోలీసు అధికారులతో జాబ్ మేళాపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత తల్లిదండ్రులు పిల్లల్ని కష్టపడి చదివిస్తున్నప్పటికీ అవగాహన లేకపోవడం వల్ల వారికి ఉద్యోగ అవకాశాలు సరిగా రావడంలేదని, దీనిని దృష్టిలో ఉంచుకొని తమ వంతు ప్రయత్నంగా కొంతవరకైనా నిరుద్యోగ సమస్యను తీర్చాలన్న ఉద్దేశంతో సింగరేణి కాలరీస్ ,డిజిటల్ ఎంప్లాయ్మెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ తెలంగాణ సంయుక్త సహకారంతో 25న హుజూర్ నగర్ లో మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నామని తెలిపారు. 250 వరకు కంపెనీలు ఈ మెగా జాబ్ మేళాలో పాల్గొననున్నాయని,గ్రామీణ ప్రాంతానికి వెళ్లి నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్న ఉద్దేశంతో కంపెనీలు హుజూర్ నగర్ కు వస్తున్నట్లు తెలిపారు.గ్రామపంచాయతీ కార్యదర్శులు,గ్రామ పాలనాధికారులు,గ్రామ పోలీసు అధికారులు గ్రామంలోని నిరుద్యోగ యువత పెద్ద సంఖ్యలో జాబ్ మేళాకు హాజరయ్యే విధంగా చూడాలని కోరారు.రాష్ట్రంలోని ప్రముఖ కంపెనీలన్ని మన గడప దగ్గరకే వస్తున్నందున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఇప్పటి వరకు ఈ జాబ్ మేళాకు 12500 మంది రిజిస్టర్ చేసుకోగా, క్యూఆర్ కోడ్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకునే విధంగా యువతను ప్రోత్సహించాలని అన్నారు. జిల్లాలోని అన్ని గ్రామాలకు జాబ్ మేళాకు సంబంధించిన వాల్ పోస్టర్లు పంపించడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులు 5 కాపీల రెజ్యూమ్ తో పాటు, రెండు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలను తీసుకొని జాబ్ మేళాకు రావాలని,జాబ్ మేళా నిర్వహించే పెర్ల్ ఇన్ఫినిటీ ఇంటర్నేషనల్ స్కూల్లో హెల్ప్ డెస్క్ లు, రిజిస్ట్రేషన్ డేస్క్ లు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు.అంతేకాక జాబ్ మేళాకు హాజరయ్యే నిరుద్యోగులకు స్వర్ణ వేదిక ఫంక్షన్ హాలులో ఉదయం అల్పాహారం,మధ్యాహ్నం భోజనం, సాయంత్రం టిఫిన్ కూడా ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు.నిరుద్యోగ యువతకు మేలు చేయాలన్న దృఢ సంకల్పంతోనే ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు.జాబ్ మేళాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన బందోబస్తు చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ నరసింహను మంత్రి ఆదేశించారు.జాబ్ మేళాకు హాజరయ్యే వారికి అవసరమైన అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేయాలని నిర్వాహకులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, ఎస్పీ నరసింహ మాట్లాడారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ కు డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ తెలంగాణ డైరెక్టర్ రాజేశ్వర్ రెడ్డి, మినిస్టర్ ఓఎస్డి ప్రవీణ్,అదనపు కలెక్టర్ కె.సీతారామారావు, నాయకులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, పోతు భాస్కర్,లక్ష్మి నారాయణ రెడ్డి, చకిలం రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మెగా జాబ్ మేళాకు వచ్చే వారికి అన్ని ఏర్పాట్లు

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 22(ప్రజాజ్యోతి):దేశంలోని అన్ని రాష్ట్రాలలో గ్రామీణ యువత నిరుద్యోగ సమస్యను ఎదుర్కొంటున్నదని, ఉన్నత చదువులు చదివినప్పటికీ ఉద్యోగాలు రాక యువత ఇబ్బందులు పడుతున్నారని, ఇది అందరికీ ఆవేదన కలిగించే విషయమని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం కలెక్టరేట్ లో మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం గడచిన 20 నెలల కాలంలో 70 నుండి 75 వేల మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందని తెలిపారు. ఇటీవల గ్రూప్ 1,గ్రూప్ 2 అభ్యర్థులకు నియామక పత్రాలు అందించడమే కాకుండా లైసెన్స్ డ్ సర్వేయర్లకు కూడా నియామక పత్రాలు అందించడం




జరిగిందన్నారు. అలాగే ప్రైవేటు రంగంలో కూడా ఎక్కువ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని దేశ విదేశాల నుండి పెట్టుబడులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు.ఉమ్మడి నల్గొండ జిల్లాలోని ప్రత్యేకించి సూర్యాపేట జిల్లాలోని నిరుద్యోగ యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాది అవకాశాలు కల్పించాలన్న ఉద్దేశంతో సింగరేణి కాలరీస్, డిజిటల్ ఎంప్లాయ్మెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ తెలంగాణ సహకారంతో హుజూర్ నగర్ లో ఈ నెల 25న జాబ్ మేళాను నిర్వహిస్తున్నామని తెలిపారు.జాబ్ మేళాకు హాజరయ్యే నిరుద్యోగ యువతకు అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు.జాబ్ మేళాకు హాజరయ్యు నిరుద్యోగ యువత రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, ఇప్పటి వరకు 12500 మంది ఉద్యోగాల కోసం రిజిస్టర్ చేసుకోగా, ఆన్లైన్ ద్వారా రిజిస్టర్ చేసుకోనని వారు కూడా జాబ్ మేళాకు రావచ్చని తెలిపారు.15000 మందికి పైగా నిరుద్యోగ యువత జాబ్ మేళాకు రానున్నట్లు తెలిపారు.జాబ్ మేళాకు వచ్చే వారి కోసం అన్ని సౌకర్యాలు కల్పిస్తామని,ప్రత్యేకించి గ్రామీణ ప్రాంత ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.అభ్యర్థులు 5 కాపీల రెస్యూమ్ తో జాబ్ మేళాకు హాజరుకావాలని కోరారు.

# ఏపీకే ఫైల్స్ ను డౌన్ లోడ్ చేయవద్దు

## సూర్యాపేట జిల్లా ఎస్పీ కె.నరసింహ

సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 22(ప్రజాజ్యోతి):సైబర్ నేరగాళ్లు వాట్సాప్ గ్రూపుల ద్వారా నకిలీ ఏపీకే ఫైళ్లను ఆర్టీవో చలాన్ లేదా టీఎస్ చలాన్ యాప్‌లు వంటివి సర్క్యులేట్ చేస్తున్నారని, వీటిని ఎవరూ కూడా అనుసరించవద్దని, డౌన్ లోడ్ చేయవద్దని జిల్లా ఎస్పీ కె.నరసింహ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.వీటిని డౌన్ లోడ్ చేయడం వల్ల మొబైల్ ఫోన్ హ్యాక్ కు గురై సైబర్ మోసం జరుగుతుందని అన్నారు.ఎవరైనా ఈ ఎపికే ఫైళ్లను క్లిక్ చేసి ఇన్‌స్టాల్ చేసినప్పుడు, హానికరమైన సాఫ్ట్‌వేర్ ద్వారా హ్యాక్ గురై బాధితుడికి తెలియకుండా లేదా అనుమతి లేకుండా మోసగాళ్లకు ఓటీపీ సందేశాలతో సహా ఆటోమేటిక్ మెసేజ్ ఫార్వార్డ్‌ను అనుమతిస్తుందని తెలిపారు.ఈ పద్ధతి ద్వారా, సైబర్ నేరస్థులు బాధితుల బ్యాంక్ ఖాతాల నుండి మోసపూరితంగా డబ్బును దొంగిలిస్తారని కొన్ని సందర్భాల్లో వారి వాట్సాప్ ఖాతాలను హ్యాక్ చేస్తున్నారని పేర్కొన్నారు. పౌరులందరూ తెలియని ఏపీకే ఫైల్స్ క్లిక్ చేయవద్దని లేదా ఇన్‌స్టాల్ చేయకూడదని తెలిపారు. వాట్సాప్ లేదా సోషల్




మీడియాలో ప్రసారమవుతున్న ఏవైనా ఇతర అనుమానాస్పద ఏపీకే ఫైల్స్ పోలీసు లేదా ప్రభుత్వ నుండి వచ్చినట్లు కనిపించినప్పటికీ తెరవవద్దని, ఇన్‌స్టాల్ చేయవద్దన్నారు.ఎవరైనా అనుకోకుండా అనుమానాస్పద ఏపీకే ఫైల్‌ను క్లిక్ చేసి లేదా ఇన్‌స్టాల్ చేసి ఉంటే వెంటనే మీ మొబైల్‌ను ఫ్లైట్ మోడ్‌కు మార్చాలని తెలిపారు.అనుమానాస్పద ఏపీకే ఫైల్‌ను తొలగించాలన్నారు.అన్ని సందేశ ఫార్వార్డింగ్ ఎంపికలను నిలిపివేయడానికి మీ ఫోన్ నుండి చచ002చ డయల్ చేయాలని తెలిపారు.1930 సైబర్ హెల్ప్‌లైన్ నంబర్‌కు డయల్ చేయాలని అన్నారు.ఏదైనా సైబర్ సంబంధిత ఫిర్యాదు కోసం సమీపంలోని పోలీస్ స్టేషన్ కు లేదా 1930 టోల్ ఫ్రీ నబర్ కు లేదా %లో ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.

# బకాయిలు అడిగితే బ్లాక్ మెయిలా..

## విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం

## ప్రభుత్వానికి పలు అంశాలపై ప్రశ్నల వర్షం

## మాట తప్పే వాళ్లనేమనాలి...

## ప్రభుత్వంపై బండి సంజయ్ ఆగ్రహం

హైదరాబాద్

కాంగ్రెస్ ప్రభుత్వానికి కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ) అల్టిమేటం జారీ చేశారు. బకాయిలు చెల్లింపు విషయంలో ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. బకాయిలు అడిగితే బ్లాక్ మెయిల్ చేస్తున్నారని... విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడు తున్నారని మండిపడ్డారు. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్య శ్రీ బకాయిలను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలరాస్తున్నారంటూ ఫైర్ అయ్యారు. బకాయిలు చెల్లించాల్సిందే అంటూ పట్టుబడిన బండి సంజయ్.. ప్రభుత్వానికి పలు అంశాలపై ప్రశ్నల వర్షం కురిపించారు.

## మాట తప్పే వాళ్లనేమనాలి...

'బకాయిలు అడిగితే విజిలెన్స్ దాడులతో బ్లాక్ మెయిల్ చేస్తారా? విద్యార్థులు, యాజమాన్యాల భవిష్యత్తుతో చెలగాటమాడతారా? బ్లాక్ మెయిల్ చేస్తే చూస్తూ ఊరుకుంటామా? కమీషన్లు రావనే సాకుతో బకాయిలు చెల్లించడం లేదా? అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీని కూడా కాలరాస్తారా? పదేపదే ఇచ్చిన మాటను తప్పే వాళ్లను ఏమనాలి? బీహార్ ఎన్నికలకు పైసలు ఇక్కడి నుండే పంపుతున్నారు కదా? విద్యార్థుల భవిష్యత్తు కోసం బకాయిలు చెల్లించలేరా? ఈసారి తక్షణమే బకాయిలు మొత్తం చెల్లించాల్సిందే.. లేనిపక్షంలో తీవ్ర పరిణామాలు తప్పవు' అంటూ హెచ్చరించారు.విద్యార్థులు, యాజమాన్యాలతో కలిసి మంత్రులను రోడ్లపై తిరగనీయమని వార్నింగ్ ఇచ్చారు. యాజమాన్యాలూ..... ప్రభుత్వానికి భయపడి సమ్మె విరమిస్తే అంతే సంగతులు.. భవిష్యత్తులో ఎవరూ అండగా నిలబడే పరిస్థితి ఉండదని స్పష్టం చేశారు. ఆరోగ్యశ్రీ బకాయిలపైనా రోడ్డెక్కడం తథ్యమని వెల్లడించారు. మంత్రులు ప్రతి పనికి కమీషన్లు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఆ సొమ్మును కాంగ్రెస్ హైకమాండ్‌కు కప్పం కడుతు న్నారంటూ బండి సంజయ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కాగా.. ఈరోజు ఉదయం హైదరాబాద్‌లోని నల్లకుంట శంకరమఠ్‌కు చేరు కున్న బండి సంజయ్.. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనం తరం శ్రుంగేరి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విదుశేఖర భారతి స్వామి ఆశీస్సులను కేంద్రమంత్రి అందుకున్నారు.

# రాజకీయ లబ్ధి కోసం తప్పుడు ప్రచారాలు

హైదరాబాద్:

రాజకీయ లబ్ధి కోసం ప్రభుత్వ ఆస్పత్రులపై బిఆర్ఎస్ నాయకులు బురదజల్లుతున్నారని వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహా మండిపడ్డారు. ప్రజలే ప్రతిపక్షాలకు మరోసారి గుణపాఠం చెబుతారని, బస్తీ దవాఖాన్ల ద్వారా ప్రతి రోజూ సుమారు 45 వేల మంది రోగులకు వైద్య సేవలు అందిస్తున్నామని, అన్ని రకాల మెడిసిన్ బస్తీ దవాఖాన్లలో అందుబాటులో ఉన్నాయన్నారు. బిఆర్ఎస్ నాయకులు బస్తీ దవాఖానల సందర్శనపై రాజ నర్సింహా తన సోషల్ మీడియా ఖాతాలో స్పందించారు. డయాగ్నస్టిక్స్ హబ్స్ ద్వారా బస్తీ దవాఖాన్లకు వచ్చే రోగులకు 134 రకాల టెస్టులు చేయిస్తున్నామని, 24 గంటల లోపల టెస్ట్ రిపోర్టులు రోగులకు అందజేస్తున్నామన్నారు. బస్తీ దవాఖాన్లలో మెరుగైన వైద్య సేవలు అందుతుండడంతో, గాంధీ, ఉస్మానియా హాస్పిటళ్లపై రోగుల సంఖ్య తగ్గిందని, పేదలకు వైద్య సేవలు అందించే ప్రభుత్వ హాస్పిటళ్లపై కొంతమంది బురద జల్లుతు న్నా రని, రాజకీయ లబ్ధి కోసం ప్రజాప్రతినిధులే తప్పుడు ప్రచారం ద్వారా దురదృష్టకరమని మండిపడ్డారు.

# పాఠశాలలా బలో పేతానికి ప్రభుత్వం కృషి

అడ్డగూడూరు అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి)..:.

అడ్డగూడూరు మండలం ధర్మారం పాఠశాల భవనం నిర్మాణానికి శంకుస్థాపన చేసిన తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామీ చేసిన తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు మాట్లాడుతూ పాఠశాలల అభివృద్ధి కోసం కృషి చేస్తుందని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు అని అన్నారు బుధవారం అడ్డ గూడూరు మండలం ధర్మారం గ్రామంలో ఎస్ఎఫ్ నిధుల నుండి 1కోటి రూపాయలు ప్రాథమిక పాఠశాల భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు తరువాత ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ అధికారంలోకి వచ్చినాక పాఠశాలలను కార్పొరేటర్ తరహాలో దీటుగా తీర్చి దిద్దుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుంది అని అన్నారు విద్యార్థుల సంక్షేమానికి చర్యలు చేపట్టింది అని తెలిపారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న చైర్మన్ నిరంజన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నిమ్మన గోటి జోజి మార్కెట్ వైస్ చైర్మన్ చేడ చంద్రయ్య కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఇటుకల చిరంజీవి మార్కెట్ డైరెక్టర్ విద్యాసాగర్ చిత్తలూరి సోమన్న వివిధ గ్రామశాఖ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు



# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

## ధాన్యానికి మద్దతు ధర పొందేందుకు నాణ్యత ప్రమాణాలతో కూడిన ధాన్యాన్ని తీసుకురావాలి

## జిల్లా సహకార అధికారి పత్యా నాయక్

నల్గొండ అక్టోబర్ 22(ప్రజా జ్యోతి ప్రతినిధి)

: రాష్ట్ర ప్రభుత్వం వరి ధాన్యానికి ప్రకటించిన మద్దతు ధర పొందేందుకు రైతులు నాణ్యత ప్రమాణాలతో ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని జిల్లా సహకార అధికారి పత్యా నాయక్ అన్నారు. బుధవారం ఆయన కేతపల్లి మండలం తుంగతుర్తి గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుల తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కరీఫ్లో పండించిన ధాన్యాన్ని కొనేందుకు జిల్లా వ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని, కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి మానిటరింగ్ అధికారి, ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులు, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



